

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 14 జనవరి 2024


# హెలికాప్టర్ ల్యాండింగ్ కి అనుమతించకపోవడంతో




# పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా

*** అధికార యంత్రాంగంపై అధికార పక్షం ఒత్తిళ్లే కారణం**

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి భీమవరం పర్యటన విషయంలో ఆర్ అండ్ బి శాఖ మోకాలడ్డింది. ఈ కారణంతో బుధవారం చేపట్టాల్సిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి భీమవరం పర్యటనను వాయిదా వేయడమైందని జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బి.మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియచేస్తాం. విష్ణు కాలేజీ ప్రాంగణంలోని హెలీప్యాడ్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రయాణించే హెలీకాప్టర్ ల్యాండ్ చేసేందుకు అనుమతులు కోరితే అధికారులు అభ్యంతరాలు చెబుతూ నిరాకరించారు. దూరంగా ఉన్న భవనాన్ని సాకుగా చూపిస్తూ అభ్యంతర పెట్టడం వెనక అధికార పక్షం ఒత్తిళ్ళు ఉన్నట్లు అర్థమవుతోంది. విష్ణు కాలేజీలో ఉన్న హెలీప్యాడ్ ను భీమవరం పర్యటనకు వచ్చిన పలువురు ప్రముఖుల కోసం వినియోగించారు. ఇప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన విషయంలోనే అభ్యంతరాలు చూపడం విచిత్రంగా ఉంది. ఇదే తరహాలో అమలాపురంలోనూ ఆర్ అండ్ బి అధికారులతో అనుమతుల విషయంలో మెలికలు పెట్టిస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకోవడాన్ని ఖండిస్తున్నాం అని శ్రీ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉపాధి కోసం యుద్ధానికి మేము సిద్ధం




శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 13వ డివిజన్ సాంబమూర్తి నగర్, జ్యోతుల కాలనీ సమీపంలో పాలిక శివ ఆధ్వర్యంలో మన ఊరు మన కాకినాడ లొనే ఉపాధి కోసం యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన పోర్ట్ కాకినాడకు తలమానికమనీ తరతరాలుగా ఈ పోర్ట్ ఈ సాంబబూర్తినగరంకి సమీపంలో ఉన్నా నేడు స్థానిక యువతకి ఉపాధి లేక కునారిల్లుతున్నారనీ కాకినాడ యువతకి కాకినాడలో ఉపాధి పొందడం జన్మతహా వారి హక్కు అనీ వై.సి.పి వారు ఇక్కడి భూములు కబ్జాలకీ, పనులు లాక్కోడానికీ, కాంట్రాక్టులు తెచ్చుకోడానికి సిద్ధం తప్ప యువతకి ఉపాధి కల్పించడానికి కాదనీ, ఇలాంటి పాలన చేస్తున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పేందుకు మేము సిద్ధం అని నినాదాలు చేసారు. జనసేన పార్టీ స్థానిక యువతకి స్థానికంగా ఉపాధి పొందేలా చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాకినాడలో పరిశ్రమలను వృద్ధిచేసి, డీప్ వాటర్ పోర్ట్ అభివృద్ధిచేసి పోర్టులో కార్యకలాపాలు పెంచి ఉపాధి కల్పించేలా బాధ్యత జనసేనపార్టీ తీసుకుంటాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, సిటీ జనరల్ సెక్రెటరీ రమణారెడ్డి, పాలిక శివ, సలీం, చొల్లంగి శ్రీను, దవులూరి శ్రీను, కొమ్మన సురేష్, పాలిక వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.


## దగా డీఎస్సీ వద్దని జనసేన వినతి



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, ఎన్నికల ముందు రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయులు పోస్టుల ఖాళీగా ఉన్నాయని, వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగుల్ని జగన్మోహన్ రెడ్డి దగా చేస్తున్నారని ,జనసేన టిడిపి నాయకులు తెలియజేసారు. 13-02-2024 న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచి టీ కూడలి వరకు వినూత్నంగా నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాణి సుష్మితకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ & జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బాల్యం రాజేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పి కేవలం ఇప్పుడు 6100 ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయి అని చెప్పి నోటిఫికేషన్ వదలడం పట్ల నిరుద్యోగుల తీవ్ర అసంతృప్తికి గురయ్యారని, ఐదేళ్ల కాలంతో పాటు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సమయం డబ్బులు వృధా అయ్యాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులు మనస్థాపానికి గురై బలవన్మరణానికి పాల్పడ్డారని ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి తక్షణమే 25 వేల ఉపాధ్యాయుల పోస్టులతో డీఎస్సీ విడుదల చేయాలని కోరారు.ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద నిరుద్యోగులకు ఉచిత స్టడీ సర్కిల్స్ తక్షణమే ప్రారంభించాలని ఏపి నిరుద్యోగ జేఏసీ, తెలుగు యువత, జనసేన పార్టీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ నిరుద్యోగ సంఘ జేఏసీ రాష్ట్ర నాయకులు పవన్ కుమార్ యాదవ్, జనసేన వీర మహిళ షేక్ తార, కళ్యాణదుర్గం ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, కళ్యాణదుర్గం మండలం ప్రధాన కార్యదర్శి అనిల్ జనసేన నాయకులు సయ్యద్ మహబూబ్, నీలకంఠ, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు, జనసేన, జేఏసీ కార్యకర్తలు పాల్గొన్నారు.




2022-23 ఆర్థిక సంవత్సరంలో 'అభివృద్ధి'పై ప్రభుత్వం చేసిన ఖర్చు ప్రతీ రూపాయికి కేవలం 3 పైసలు మాత్రమే!!



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 జనవరి 2024






## లాలుపురం జనసేన ఆఫీసుకి స్థలం ఇచ్చిన దాతలను సత్కరించిన డేగల లక్ష్మణ్

శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని లాలుపురం గ్రామంలో జనసేన ఆఫీస్ నిర్మించటానికి స్థలం ఇచ్చిన దాతలు సజ్జల రవి మరియు సజ్జల నరేష్ లను ఎప్పటినుండో సన్మానం చేయాలి అనే నా కోరిక సాధ్యపడింది. నేను సోమవారం లాలుపురం జనసేన పార్టీ ఆఫీస్ కి వెళ్లి జనసేన నాయకులు అయిన శ్రీను మాస్టారు, అదూరి శివ ప్రసాద్, శీలం శ్రీహరి, తోట శివ, తన్నీరు వాసుదేవరావు, తన్నీరు రాము, అక్కి రవి, తోట వెంకటేష్, పతేళ్ళ పెద్ద వీరయ్య మరియు కొంత మంది పెద్దల సమక్షంలో వారు ఇరువురిని సన్మానించటం జరిగింది. తదనంతరం అందరకీ స్వీట్స్ తినిపించి వాళ్ళని సన్మానించటం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇంత గొప్ప ఆఫీస్ మన నియోజకవర్గంలో ఉండటం చాలా ఆనందదాయకం అని తెలియచేసి, ఆఫీస్ లో ఎలాంటి కార్యక్రమం తలపెట్టినా నా వంతు సహకారం అందిస్తానని అక్కడ ఉన్న పెద్దలకి జనసేన కార్యకర్తలకు చెప్పటం జరిగింది. ఇలాంటి ఆఫీసులు అన్ని చోట్ల నిర్మించుకుంటే బాగుంటుంది అని, పార్టీ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉంటుంది అని అందరం మాట్లాడు కోవటం జరిగింది. నాకు ఈ అవకాశానికి సహకరించిన లాలుపురం జనసేన కార్యకర్తలు అందరికి హృదయపూర్వక నమస్కారములు తెలుపుతున్నానని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి డేగల లక్ష్మణ్ అన్నారు.

## ఘనంగా రాజశేఖర్ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి పట్టణ ఐదవవార్డ్ ఇంచార్జి, పట్టణ నాయకులు అంపిరయిని రాజశేఖర్ జన్మదినోత్సవాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు జనసేన పట్టణ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరతో కట్ చేయించి కేకు తినిపించారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ రాజశేఖర్ జనసేన కుటుంబంలో ఒకరని ఆయన జన్మదినోత్సవాన్ని కుటుంబ సభ్యుల జన్మదినంగా భావించి జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, 7వ వార్డ్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరావు, ప్రచార కమిటీ మెంబర్ బత్తుల కేశవ, జనసేన నాయకులు అంచుల ఉదయ్ భాస్కర్, నామాల పుష్ప, రామిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పవన్ పర్యటనకు అభ్యంతరాలు అప్రజాస్వామికం

శతఘ్ని న్యూస్: అమలాపురం: బుదవారం నుండి ప్రారంభం కానున్న ఉభయ గోదావరి జిల్లాలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటనకు ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలుగచేస్తుంది. తొలి రోజు భీమవరం పర్యటనతో పాటు అమలాపురం పర్యటనకు కూడా ఆయన ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతులు ఆర్ & బి అధికారులు అకారణంగా అనుమతులు ఇవ్వకపోవడాన్ని అమలాపురం జనసేన పార్టీ నాయకులు డి.యం.ఆర్.శేఖర్ మరియు ముఖ్య నాయకులు తీవ్రంగా ఖండించారు. అధికారులపై అధికార పక్షం ఒత్తిళ్లే కారణంగా మేము భావిస్తున్నాం. ప్రతిపక్షాన్ని ప్రతి అంశంలో ఈ ప్రభుత్వం అడ్డుకుంటుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేనకు పెరుగుతున్న ఆదరణ పై అధికార పక్షం అడ్డుకునే కుట్ర పన్నుతుందని, అర చేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎవరూ ఆపలేరని, అలాగే ఈ పర్యటనను ఎవరు ఎన్ని ఆటంకాలు కలిగించినా అంతకు పదిరెట్లు విజయవంతం అవుతుందని డి.యం.ఆర్. ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగ సతీష్, కంచిపల్లి అబ్బులు ఇసుక పట్ల రఘుబాబు, లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, ఆర్.డి.యస్.ప్రసాద్, వాకపల్లి వెంకటేశ్వర రావు, డి.యస్.యన్.కుమార్, సత్తి చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## ఇమ్మడి కాశీనాధ్ కు రథసప్తమి మహోత్సవ ఆహ్వానం



శతఘ్ని న్యూస్: మార్కాపురం: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఫిబ్రవరి 16/02/2024న జరగబోయే శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి రథసప్తమి మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ ని ఆహ్వానించిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి దేవస్థానం రథసప్తమి సేవా సంఘం అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాధం.

## రాజంపేట మండలంలో జనంలో జనసేన



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం రాజంపేట మండలంలో జనంలో జనసేన కార్యక్రమం కొమ్మివారిపల్లె, చుండువారిపల్లె, శవనవారి పల్లె, హరిజనవాడ, అరుంధతివాడ లలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు బాలసాయి కృష్ణ, ముత్యాల చలపతి, కోలాటం హరికృష్ణ, గాజుల మల్లిఖార్జున, బండ్ల నాగరాజు, పూల మురళి, ముత్యాల వెంకటసుబ్బయ్య, నరసింహ వర్ధంశెట్టి గురుప్రసాద్, కె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఈ వైసీపీ ప్రభుత్వంలో కొండ, మిట్ట, గట్టు దోచేందుకు కాదేది అనర్హం: గునుకుల కిషోర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్, దేవరపాళెం గ్రామం అక్రమంగా మట్టి తరలింపు ఖండిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులు ఒక ట్రాక్టర్ మట్టి కావాలంటే అనుమతులు, కేసులు, ఫైనులు విధించే ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎవరి అనుమతులకు లోబడి ఇంత మట్టిని ఇక్కడి నుంచి ఎక్కడికి తరలించారు..? ఏ అవసరం నిమిత్తం తరలించారు అనేది సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 500 పెద్ద ట్రక్కులు ఒక్కొక్క ట్రక్కు పన్నెండు వేల రూపాయలు వేసుకున్నా 60 లక్షల రూపాయల రెవిన్యూ ను ఇక్కడినుంచి తరలించబడి ఉన్నారు. దాదాపు ఆరు ఎకరాల మేర 15 అడుగుల లోతు పైబడి అక్రమంగా తవ్వి తరలించి ఉన్నారు. ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని అధికారులు తెలియజేస్తే తవ్వుకుంటే ప్రాబ్లం ఏమిటి అని అడిగే అధికారులు ఈ 60 లక్షల రెవిన్యూ ప్రజా సంపద ఏమైందో తెలుపగలరు. ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామ నిధులు ఖాళీ చేసి గ్రామాల సహజ వనరులు దోచుకు తింటున్న అధికారులందరూ వేడుక చూస్తున్నారు. జరుగుతున్న దోపిడీని ప్రజలందరూ గుర్తెరిగి ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సహజ వనరులు కాపాడే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 జనవరి 2024





## తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పుల్లయ్య గూడెం బీసీ కమ్యూనిటీ గంగిరెద్ల సంఘానికి చెందిన చింతల కొండయ్య (గంగిరెద్ల సంఘ రాష్ట్ర కమిటీ మెంబెర్) ప్రెసిడెంట్ ఆవుల కొండయ్య, అడ్డగర్ల సురేష్ అధ్యర్యంలో సుమారు వందమంది వైయస్సార్సీపీ కార్యకర్తలు తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గంగిరెద్ల ఒబ్స్ పథకం కింద ఒక్కొక్కరికి 30 వేల రూపాయల లోన్లు ఇచ్చేవారని దాన్ని అమలు చేయడం మానేసి మా బిసిలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి కి సిగ్గులేదా అని అడుగుతున్నాను. ఈ ఊరికి రోడ్లు లేవు డ్రైనేజి లు లేవు ఇటువంటి వైస్సార్సీపీ పార్టీ ని ప్రజలు తెరస్కరిస్తున్నారని జనసేన పార్టీ ని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఎంత దోచుకుంటున్నారో తాడేపల్లిగూడెం ప్రజలే చెబుతున్నారని ఎదురుతెరిగితే కేసులు పెట్టించే ఇటువంటి మనిషి మనకు అవసరమా ఎర్రచందనం, మట్టి, ఇసుక దోచుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా ప్రభుత్వాన్ని గద్దె దింపి జనసేన పార్టీని గెలిపించాలని కోరారు.. అనంతరం తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామంలో పల్లెపోరు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు ప్రసాద్ మరియు జగ్గన్నపేట, తాడేపల్లిగూడెం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పిళ్ళా విజయకుమార్ ని మర్యాద పూర్వకంగా కలసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన-టీడీపీ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యురాలు మరియు విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి శ్రీమతి పాలవలస యశస్వి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యురాలు, మాజీ మంత్రివర్యులు శ్రీమతి పడాల అరుణ, శృంగవరపుకోట ఇంచార్జి ఓబ్బిన సత్తిబాబు మర్యాద పూర్వకంగా విజయనగరం సీనియర్ రాజకీయ నాయకులు పిళ్ళా విజయకుమార్ ని ఆయన స్వగృహంలో కలవడం జరిగింది. ఆయనతో ప్రస్తుత జిల్లా రాజకీయాలు గురించి చర్చించడం జరిగింది.

## నిజం గెలవాలిలో పాల్గొన్న పత్తి చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: పుట్టపర్తి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు తట్టుకోలేక పుట్టపర్తి మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన మునిమడుగు బావయ్య మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి మృతుని కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆమె వెంట ఉన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం గురించి కాసేపు నారా భువనేశ్వరి తో పత్తి చంద్రశేఖర్ చర్చించారు.

## సాయిలోకేష్ ని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ కుమార్ ని రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సాయిలోకేష్ యల్లటూరు శ్రీనివాస రాజుని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ మీద ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, అరిగె రాం ప్రసాద్, పిండిబోయిన కృష్ణ, జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నారదాసు రామచంద్ర, మౌల తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలకు దూరంగా బాధ్యతలకు దగ్గరగా



శతఘ్ని న్యూస్: గుంతకల్, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తితో గుత్తి పట్టణానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు నిస్వార్ధ జనసైనికుడు కిరణ్ కుమార్ కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో చనిపోయారు. గుత్తి జనసేన నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరపున సహాయం అందించడానికి కృషి చేస్తూ ఎల్లప్పుడు మీ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఏ చిన్న అవసరం వచ్చినా మాకు తెలియజేయండి అని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మండల అధ్యక్షులు పాటిల్ సురేష్, చిన్న వెంకటేశులు సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, నాగయ్య రాయల్, వెంకటపతి నాయుడు, హేమంత్ రాయల్, హాసన్ గుత్తి, పట్టణ మరియు మండల, నిస్వార్ధ జనసైనికులు గుంతకల్ జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జయరాజు కుటుంబ సభ్యులను మర్యాదపూర్వంగా కలిసిన బొంతు



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: రాజోలు మండలం, కడలి గ్రామంలో నామవరపు జయరాజు కుటుంబ సభ్యులను మర్యాదపూర్వంగా కలిసిన జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లమూడి చిన్ని, మండల సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి పృథ్వీ, యళ్లమెల్లి ఆనందరావు, జనసైనికులు తదితరులు.


## ఉమ్మడి గుంటూరు జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా శిఖ బాలు



శతఘ్ని న్యూస్: గుంటూరు: జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీలో ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ గా శిఖ బాలు ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శిఖ బాలు మీడియా ముఖంగా మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, పెద్దలు పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ బన్నీ వాసు గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు గారికి, పెద్దలు పిఏసి సభ్యులు శ్రీ నాగబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 జనవరి 2024




## అధికారాన్ని అనుభవించేది వైసీపీ నేతలు – ఉద్యోగాలను కోల్పోయేది మీరా..?



శతఘ్ని న్యూస్: తిరుపతి, గతంలో జరిగిన తిరుపతిలోని పార్లమెంటు ఉప ఎన్నికల్లో అధికారం కోసం వైసీపీ నేతలు అడ్డదారులు తొక్కి, ఉద్యోగులను ప్రలోభాలకు గురి చేసి, అధికారులపై ఒత్తిడి తెచ్చి వారి యొక్క సొంత స్వలాభం కోసం ఐఏఎస్ అధికారులతో సహా.. ప్రభుత్వ ఉద్యోగులను, ముఖ్యంగా పోలీస్ అధికారులను వివిధ ఉద్యోగ సంఘాలను చట్టానికి వ్యతిరేకంగా వాడుకున్నారని, ఇందులో భాగంగా కొందరు ఐఏఎస్ లు, పోలీసు అధికారులు వారి ఉద్యోగాలను కోల్పోవడం జరిగిందని, వైసీపీ నేతలు ఉద్యోగుల చేత చట్ట వ్యతిరేక పనులు చేపించి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఉద్యోగాలు కోల్పోయిన వారిని కనీసం పట్టించుకున్నారా అని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి మంగళవారం మీడియా ముఖంగా ప్రశ్నించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని రానున్న ఎలక్షన్లలో అధికారుల ప్రలోభాలకు లొంగకుండా. ప్రతి ఒక్క ఉద్యోగి నిస్వార్ధంగా వారి, వారి విధులను నిర్వర్తించాలని, అధికారాన్ని అనుభవించేది వైసీపీ నేతలు అయితే, ఆ వైసీపీ నేతల చేతిలో చిక్కుకొని ఉద్యోగాలను కోల్పోయేది మీరేనని, దయచేసి రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి అయిన సరే, అధికార పార్టీ నేతల వలలో పడవద్దని, మరో కొద్ది రోజులు మాత్రమే అధికార పార్టీకి వాలిడిటీ ఉందని, వారి వలలో పడి చేయకూడని పనులు చేస్తే పోయేది మీ ఉద్యోగాలేనని రాజారెడ్డి గుర్తు చేశారు. రేపు ఆంధ్ర రాష్ట్రంలో రానున్నది జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వమేనని, ఎక్కడికక్కడ ప్రజలు ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుటకు గాను జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. 1998లో వెల్డింగ్ అసోసియేషన్ వర్కర్లకు ఆటోనగర్ నందు కేటాయించిన భూములను ఇప్పుడు రేట్లు పెరిగినందున తుడా అధికారులు ఆ భూములను షాపింగ్ కాంప్లెక్స్ ల పేరుతో వారినుంచి లాక్కోవాలని చూస్తున్నారన్నారు. వెల్డింగ్ అసోసియేషన్ వర్కర్లకు న్యాయం చేకూరే వరకు వారికి అండగా జనసేన పార్టీ ఉంటుందని వారితో కలిసి ఎంతటి పోరాటానికైనా సిద్ధపడుతామని వెల్డింగ్ అసోసియేషన్ వర్కర్లకు జనసేన నేతలు హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో జనసేన నేతలు దినేష్ జైన్, రాజేష్ ఆచారి, హిమవంత్, కిషోర్, పవన్, మనోజ్, సాయి దేవ్, మణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే మా లక్ష్యం: స్రవంతి రెడ్డి



శతఘ్ని న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, కార్వేటినగరం మండల కేంద్రంలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్. యుగంధర్ సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. స్రవంతి రెడ్డి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఇష్టాగోస్టిగా ప్రతి ఇంటిని సందర్శించి, భవిష్యత్తు గ్యారంటీలోని అంశాల్ని వివరించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనం కోసమే జనసేన పార్టీని స్థాపించారని, ప్రజల కోసమే పరితపించే గొప్ప నాయకులు, తాను సంపాదించినటువంటి డబ్బులో 48 కోట్ల రూపాయలు రుణ ప్రాయంగా నిరుపేదలకు పచ్చి పెట్టిన మహా నాయకులని కొనియాడారు. అందుకే ఇలాంటి స్వార్థం లేని నాయకులు, అధికారంలో లేక పోయినప్పటికీ స్వలాభా పెక్ష లేకుండా సహాయ కార్యక్రమాలు చేస్తుంటే, అధికారమిస్తే, అందలమెక్కిస్తే, ముఖ్యమంత్రిని చేస్తే రాయల పాలన తీసుకురావడమే కాకుండా, ప్రజలకు అద్భుతమైన సుపరిపాలన అందిస్తారని ఉద్ఘాటించారు. మా ధ్యేయం పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేయడం, మా లక్ష్యం ప్రజలకు సుపరిపాలన అందించడమని తెలియజేసారు. కార్వేటి నగరాన్ని మహానగరం చేస్తామని, జనసేన తెలుగుదేశం అధికారంలోకి రాగానే, ప్రతి వీధిని సుందరంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తామని, కార్వేటినగరం ప్రజల కోరికను నెరవేర్చి, అంగరంగ వైభవంగా కార్వేటి నగరాన్ని మారుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ స్థానికంగానే నివాసం ఉంటూ, స్థానిక ప్రజల మధ్యలో నివసిస్తూ, వాళ్ల సమస్యల్లో పాలుపంచుకుంటూ, సమస్య పరిష్కారమయ్యేంతవరకు వారి కోసం పోరాడుతూ , పవన్ కళ్యాణ్ అరుగు జాడల్లో నడుస్తూ, జీవిస్తున్నటువంటి వ్యక్తిని చూసి ఒకసారి పవన్ కళ్యాణ్ కు అవకాశం ఇవ్వాలని కార్వేటినగరం మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల బూత్ కన్వినర్ మండి సురేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు సెల్వి, టౌన్ ఉపాధ్యక్షులు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురు కుప్పం మండల ప్రధాన కార్యదర్శి బెనర్జీ, వెదురుకుప్పం యువజన అధ్యక్షులు సతీష్, కాపు యువసేన మండల అధ్యక్షులు మాదాసి వెంకటేష్, సీనియర్ నాయకులు రూపేష్, జనసైనికులు తులసి, రాజేష్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా



శతఘ్ని న్యూస్: రాజోలు: రామేశ్వరం గ్రామంనకు చెందిన ఆకుల నరశింహరావు కుమారుడు జనసైనికుడు, ఆకుల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వారు అందించిన ధనసహాయంతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ఏర్పాటు చేసి త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న గోంది పద్మరాజుగారి కోలని ప్రాంత ప్రజలకు జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగిందని జనసేన నాయకులు నామన నాగభూషణం తెలిపారు.

## 3వ డివిజన్ నిర్మలానంద నగర్ నందు 30వ రోజు మహిళలతో మాటామంతి



శతఘ్ని న్యూస్: అనంతపురం, మంగళవారం జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 30వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 3వ డివిజన్ నిర్మలానంద నగర్ నందు పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఏ ఒక్క నిర్ణయాన్ని స్థిరంగా తీసుకోకుండా ఎక్కడా పరిశ్రమలను అభివృద్ధి చేయకుండా యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసారని జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను గంజాయి వనంగా మార్చి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలంతా ఆలోచించి జనసేన-టీడీపీ పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర అభివృద్ధి బాధ్యత, యువత ఉజ్వల భవిష్యత్తు అందించే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుంటారని, వీటితో పాటు స్థానిక డివిజన్ లో మురుగు కాలువల సమస్య, దోమల బెడద, మంచి నీటి సమస్య అధికంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మదనపల్లెలో జనసేన-టిడిపి ప్రచారం 58వ రోజు

శతఘ్ని న్యూస్: మదనపల్లె: 58వ రోజు జనసేన పార్టీ ప్రచారంలో భాగంగా ఎస్ బి ఐ కాలనీ గొల్లపల్లి రోడ్డు పరిసర ప్రాంతాలలో ప్రచారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు నా సేన నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ శ్రీమతి దారం అనిత ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్, కొణిదెల శంకర్ బాబు కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర, అశ్వత్ రాయల్, ధరణి కుమార్ రాయల్, జనసేన సోను, సుప్రీం హర్ష, యాసీన్, నవాజ్, బహదూర్, చంద్రశేఖర్ పద్మావతి నీరు గట్టుపల్లి శేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 జనవరి 2024




## అగ్నిప్రమాద బాధితులకు అండగా గిడ్డి సత్యనారాయణ



శతఘ్ని న్యూస్: డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, పోతవరం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్దిమేని మంగయమ్మ, పెద్దమేని శ్రీనివాసరావులకు చెందిన ఇల్లుల కాలి బూడిద అవడం జరిగింది. ఈ ఘటన తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ వలన జరగడంతో ఇళ్ళు, ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామాగ్రి, మొత్తం కాలిపోయాయని కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. ఈ ప్రమాదంలో ఒక లక్ష రూపాయలు నగదు, రెండు కాసులు బంగారం, రెండు బీరువాలు మరియు లక్ష రూపాయలు విలువైన ప్లంబింగ్ మిషన్ అగ్నికి ఆహుతి అయ్యాయి. పి.గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణకు ఈ విషయం తెలిసిన వెంటనే సోమవారం ఉదయం హుటా హుటిగా అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి బాధితులను ఓదార్చి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని తన వంతు సహాయంగా ఒక్కొక్కరికి పదివేల రూపాయలు మరియు బియ్యం ప్యాకెట్లు, వంట సరుకులు ఇచ్చి మీకు అన్ని విధాలుగా అండగా జనసేన పార్టీ ఉంటుందని బాధితులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఇదే క్రమంలో పి.గన్నవరం మండలం ముంగండ పాలెం గ్రామంలో 60 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీ తీర్థం తీసుకోవడం జరిగింది. ఈ మేరకు ముంగండ పాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినేడి వెంకటేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. గిడ్డి సత్యనారాయణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుండి రోజురోజుకి మద్దతు తెలుపుతున్నారని రాబోయే రోజుల్లో ప్రభుత్వం రాబోతుందని మన నియోజకవర్గంలో ఉన్న పేదరికాన్ని తీసివేయడం జనసేన పార్టీతోనే సాధ్యమని ప్రతి పేదవారికి అండగా ఉండే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం జనసేన పార్టీ అని, ఏ పార్టీ చేయలేని పనులు కేవలం జనసేన పార్టీ చేస్తుందని అన్నారు. అలాగే గిడ్డి సత్యనారాయణ ఊడిమూడి, గంటి పెదపూడి, బూరుగులంక, అరుగుల వారి పేట, ఊడిమూడి లంక గ్రామాలు భారీ ర్యాలీతో పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి కుమార్, సాధనాల శ్రీ వీర వెంకట సత్యనారాయణ, ఎంపీపీ నాగలక్ష్మి, వెంకటేష్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన యు.పి.రాజు



శతఘ్ని న్యూస్: రాజాం: జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీగా నియమితులైన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రముఖ వ్యాపారవేత్త పోగిరి సురేష్ బాబును తమ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాజాం నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు. ఈ సందర్భంగా పోగిరి సురేష్ బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలనీ కోరారు. యు.పి.రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపే దిశగా టీడీపీ క్యాడర్ తో కలిసి పని చేస్తామని అన్నారు.యు.పి.రాజు తో పాటు నాలుగు మండలాల నాయకులు గోవిందరావు, బాలకృష్ణ, శ్రీధర్, రాంబాబు, అప్పలనాయుడు, రాజారావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి ప్రచార రథం ప్రారంభించిన కొణిదే దుర్గా ప్రసాద్



శతఘ్ని న్యూస్: గుంటూరు: ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారాహి ప్రచార రథాన్ని మంగళవారం 12 డివిజన్ లోకి జనసైనికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 12వ డివిజన్ అధ్యక్షుడు కొణిదె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో జనసేన టిడిపి గెలుపే లక్ష్యంగా నేరెళ్ల సురేష్ ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని డివిజన్లోకి స్వాగతం చెబుతూ జనసైనికులు ఉత్సాహంగా 12 డివిజన్లోని అన్ని విధులకు గడపగడపకు తిప్పుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు రాక్షస పాలన నుండి విముక్తి కోరుకుంటూ సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి నరేష్, 12 డివిజన్ జాయింట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్, ప్రసాద్, రవికుమార్, నాగరాజు, చిన్ని జనసైనికులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డిఓని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల కాలంలో నూతనంగా ఆర్.డి.ఓ.గా భాద్యతలు చేపట్టిన టి.మోహన్ రావుని సత్కరించిన జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ఓటర్ల జాబితాలోని సమస్యల గురించి చర్చించారు రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజంపేట నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, వేణుగోపాల్ తదితర జనసేన, తెలుగుదేశం, పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో చేరికలు


శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలంలోని, ముత్తుకూరు పంచాయతీ నుంచి పల్లపు శ్రీను సమక్షంలో జనసేన పార్టీ ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో మంగళవారం కొంతమంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మనుబోలు గణపతి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో పొత్తులో భాగంగా జనసేన–టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, అధికార భాగస్వామ్యం అవ్వాలని తెలియజేసి పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల ఉపాధ్యక్షుడు పోలూరు పెంచల నరసింహా, వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చినకంగారి కసుమూరు, తాండ్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 జనవరి 2024


## పవన్ కళ్యాణ్ రోడ్ షో రూట్ మ్యాప్ మరియు సభా స్థలాన్ని పరిశీలించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఏలూరు, ప్రజల్ని నిలువు దోపిడి చేస్తున్నది ఈ వైసిపి ప్రభుత్వం అని జగన్ రెడ్డి జైలుకు తప్పించి ప్రజల మధ్యన తిరగడానికి పనికిరాడని విమర్శించిన రెడ్డి అప్పలనాయుడు. ఈ సందర్భంగా ఏలూరు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్లో ఒక తుగ్లక్ పాలన కొనసాగుతుందని అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. ఈరోజు సాధారణ పౌరులు గాని, మానవులు గాని జీవించేటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. ఎందుకంటే వ్యక్తులపైన వ్యవస్థలపైన తెలియకుండా అనేక రూపాలలో ప్రజలపై బాదుడు మోపి ప్రజల నడ్డి విరగ్గొట్టే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మూర్ఖుడైన ముఖ్యమంత్రి పరిపాలనలో మనకు కనిపిస్తుంది. దానికి నిదర్శనమే ఈరోజు వస్తున్న కరెంటు చార్జీలు. 2021, 22 సంవత్సరంలో హౌసులకు గాని షాపులకు గాని కొన్ని కోట్లల్లో రూపాయలు వసూలు చేశారు. ఇవాళ చూస్తే చెరువుల మీద వాడకం లేకపోయినా జీరో యూనిట్లు వచ్చినప్పుడు కూడా 9000, 10000 కరెంట్ బిల్లు వాడకం అన్నట్టు చూపిస్తుంది ఈ పనికిమాలిన దొంగ ప్రభుత్వం. వాహన చోదకులకు వాహన మిత్ర ఇచ్చి అధిక చార్జీలు వేసి ఆటోలు మీద వాళ్లని వేధించే పరిస్థితి అధికమైంది. చార్జీలు ఫైన్లు అందనంతగా వేసి వేధిస్తున్నారు. ఎవరైనా టూ వీలర్ మీద కుటుంబంతో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు. ఎటు నుంచి ఏ పోలీసులు వస్తారో అని అన్ని ఉన్నప్పటికీ ఫైన్లు వేస్తున్నారని వారు వాపోతున్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ మీద చార్జీలు అధికంగా మోపుతున్నారు. పోలీసులు వాళ్ళ జీతాలకు మా మీద చార్జీలు వేసి అడ్డగోలుగా ఫైన్ వేసి ప్రభుత్వాన్ని మైంటైన్ చేసే ప్రక్రియ చూస్తున్నాం. ఈరోజు చూస్తే సాయంత్రం 6 గంటలకు ఏదైతే సమస్యలు ఉంటాయో ఎవ్వరికి తెలియకుండా దానిమీద రూపాయి చార్జీలు ఫోర్ వీలర్ మీద లీటర్ చొప్పున ఒక రూపాయి రోడ్డు మరమ్మతు చార్జీలు అని చెప్పి వసూలు చేసుకుంటుంది ఈ వైసీపీ ప్రభుత్వం. ఏ విషయంలో కూడా రాష్ట్ర ప్రజలు సురక్షితంగా లేరు. ప్రజలు ఎప్పుడు దేహి అన్నట్టుగా ఉండాలన్న పాలన మీద జగన్మోహన్ రెడ్డి ఈ యొక్క అన్యాయాలు పెరిగిపోయాయి. వాళ్లకు ఉన్న ఈ 60 రోజుల్లో ప్రతి పేదవాళ్ళను ఆదుకోవాలి. ఒకవైపు సబ్సిడీలు వ్యవసాయ రంగాలు. ఎరువులు సకాలంలో అందించలేని పరిస్థితి తలెత్తింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా కూడా ఈ రాష్ట్రం అన్ని వ్యాపార సంస్థలు మూతలు పడేటట్టు ఉంది.. ఈ రోజున ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎస్.పి.వి.సి అనే పేరుతో 7000 రూపాయలు అడ్డంగా తీసుకుంటున్నారు. ఇది ప్రక్రియ ప్రతి చోట జరుగుతుందని, భయంకరమైన దోపిడీ వ్యవస్థను ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మెంట్ అనుసరిస్తుంది. ఎందుకంటే ప్రజలకు తెలియకుండా అనేక రూపాయలు ఫినాల్టిగా వేసేసి, కరెంట్ బిల్లు కట్టకపోతే మేము ఫీజు పీకేస్తామని బెదిరించి వసూలు చేస్తున్నారు. ఈరోజు సామాన్యమైన ప్రజలకి ఉపాధి కల్పించలేని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఒక నిత్యవసర రూపాలలోనూ ప్రజలను హింసించి మోసం చేసినటువంటి దిక్కుమాలిన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం. చరిత్రలో ఇలాంటి సీఎం మరెక్కడా లేదని జనాలు ఈయన్ని ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

**త్వరలోనే ఏలూరులో పవన్ కళ్యాణ్ గారి రోడ్డు షో అనంతరం బహిరంగ సభ:**

త్వరలో ఏలూరులో జరగబోయే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రోడ్ షో మరియు భారీ బహిరంగ సభకు సంబంధించి రూట్ మ్యాప్ మరియు సభా స్థలాన్ని గోదావరి జిల్లాల ఎలక్షన్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ బి.వి రాఘవయ్య చౌదరి తో కలిసి పరిశీలించిన ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు మరియు జనసేన నాయకులు నారా శేషు. మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 14వ తేదీ నుండి భీమవరం నర్సాపురంలో పర్యటించనున్నారు. ఈనెల 17వ తేదీ వరకు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తారు. జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థులుగా జనసేన పార్టీ తరపున పోటీ చేసే నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరఫున త్వరలో ప్రచారం చేయబోతున్నారు. దానిలో భాగంగానే త్వరలోనే ఏలూరులో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. మాకు వచ్చిన సమాచారం ప్రకారం రోడ్డు షోలో భాగంగా పవన్ కళ్యాణ్ కైకలూరు మీదుగా గడియార స్తంభం, పాత బస్టాండ్ నుండి ఫైర్ స్టేషన్ సెంటర్, అశోక్ నగర్ పత్తేబాద మీదుగా డీమార్ట్ 12 పంపులు సెంటర్ కి చేరుకుంటారు. 12 పంపుల సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని పార్టీ అధిష్టానానికి సూచించడం జరిగిందని తెలిపారు. అధిష్టానం షెడ్యూల్ వివరాలు త్వరలోనే ప్రకటిస్తానన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు బోండా రాము నాయుడు, వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ జోనల్ జనసేన ఎన్నికల నిర్వహణ కమిటీ కో- కన్వీనర్ గా పండ్రా రంజిత్ కుమార్



శతఘ్ని న్యూస్: కడప జిల్లా జనసేన పార్టీ మొదటి కార్యకర్త మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కో–ఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్ ను జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోనల్ 1 కమిటీ కో–కన్వీనర్ గా నియమించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు 2024 ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని కార్యక్రమాలు సభలు నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా జోనల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రాయలసీమ 1 రాయలసీమ 2 జోన్లుగా ఈ కమిటీలు పనిచేస్తాయి ఈ కమిటీలలో రాయలసీమ జోనల్ 1 కమిటీ కన్వీనర్లను ఇంతకుముందే ప్రకటించిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో 2014 నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న పండ్రా రంజిత్ కుమార్ ను రాయలసీమ జోనల్ 1 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ కమిటీ కో– కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా పండ్రా రంజిత్ కుమార్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నన్ను జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోనల్ కమిటీ కోకన్వీనర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటిస్తూ రాయలసీమ జోనల్ పరిధిలోని నియోజకవర్గాలలో జనసేన పార్టీ కార్యక్రమాలు సభలు విజయవంతం అవ్వడానికి మరియు పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని జనసేన టిడిపి పొత్తులో భాగంగా ప్రకటించబోయే అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తానని, ఈ అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.




## శ్రీ విజయదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న లోకం మాధవి

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం: ఫిఫ్త్ బెటాలియన్ లో గల శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయ 14వ వార్షికోత్సవ మహోత్సవ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి లోకం మాధవి మంగళవారం అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు.



